


# నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్

"ఇవాళేం టిఫిన్?" అడిగాడు ఆఫీసునుంచి తిరిగి వచ్చిన భర్త.

"మైసూరు బోండా అండీ" భార్య చెప్పింది.

"బోండా అను..మళ్ళీ మైసూరు ఎందుకు?"

"మైసూరు సిల్క్ చీర కట్టుకుని చేశానుగా.."

"ఓ..అదా సంగతి!" భార్య అమాయకత్వానికి నవ్వుకుంటూ చెప్పాడు భర్త.

"రేపు బొంబాయి ఉప్మా చేస్తానండీ.."

"చెయ్యి.."

"మరి బొంబే డయింగ్ చీర కొనివ్వరూ..!?"

## చౌచౌ... పేరుకొచ్చిన నవ్వులు

"బాబూ చిన్నా! మన పక్కింటి పిన్నికి ముద్దుపెట్టుబాబూ" అంది చిన్నా వాళ్ళమ్మ.
"అమ్మో నేను పెట్టను. కొడుతుంది" అన్నాడు చిన్నా భయంగా.
"కొట్టదు బాబూ. పిన్ని చాలా మంచిది" అంది వాళ్ళమ్మ.
"మరి నిన్న ఆమెను ముద్దుపెట్టుకోబోతే మన డాడీ చెంప పగల కొట్టిందేం?"

***

"మా ప్రొప్రయిటర్ నా పనికి మెచ్చి మొన్ననే నాకో సెక్రటరీని అప్పాయింట్ చేశాడోయ్"
"అదృష్టవంతుడివి. ఇంతకీ ఆమె వాలుజడ సెక్రటరీయా, లేక బాబ్డు హెయిర్ సెక్రటరీయా? చీరకడుతుందా? గౌను వేస్తుందా?
"బట్టతల అయినా బాగానే ఉంటాడులే"

***

"చూడండి మూర్తిగారూ! నిన్న మీ యింటివైపు వచ్చాను. కానీ దారిలో ఓ అర్జంటు పని గుర్తొచ్చి మీ ఇంటికి రాలేకపోయాను."
"థాంక్యూ వెరీమచ్."

***

"సినిమా హాల్లో సిగరెట్టు తాగుతున్న సింగారావును గేటు వాడొచ్చి "చూడండి సార్ 'హాలులో పొగ తాగరాదు' అని అంతంత పెద్ద స్లైడ్లు చూపిస్తుంటే కనపట్టంలేదా? ముందా సిగరెట్టు ఆర్పేయండి" అన్నాడు కాస్త దబాయింపుగా.
"నిజమేననుకో. అయినా ఈ రోజుల్లో రూలు ప్రకారం ఏం జరుగుతుంది చెప్పవోయ్. ఇంతకు ముందే మీ అందానికి వెంటనే మా 'సౌందర్య' సబ్బునే వాడండని ఒకామె స్నానం చేస్తుంటే చూపించారు అంతమాత్రం చేత ఆ సబ్బుతో రుద్దుకుని ఇక్కడే స్నానం చేస్తున్నామా చెప్పు"

***

గయ్యాళి పెళ్ళాంతో విసిగి పోయిన వీరాస్వామికి దారిలో తన చిన్ననాటి స్నేహితుడు వెంకటస్వామి కనబడ్డాడు.

"ఒరేయ్, జీవితంలో నీకెప్పుడైనా నీ భార్యకు విడాకులివ్వాలనిపించిందా?" అనడిగాడు వీరాస్వామి తన మిత్రుని వుద్దేశం తెలుసుకోవాలని.
"లేదు. హత్య చేయాలని మాత్రం అనిపించింది" అన్నాడు పెళ్ళాంతో ఇంకా విసిగి వేసారిన వెంకటస్వామి.

"చూడండి లోకనాథంగారూ! మీ మెదడు పూర్తిగా చెడిపోయింది. మీకు వేరే మెదడు పెట్టాలి. మా ఆస్పత్రిలోని బ్రెయిన్ బాంక్‌లో రెండు మెదడ్లే ఉన్నాయి. ఒకటేమో యూనివర్శిటీ ప్రొఫెసర్‌ది. దీనికి పదివేలవుతుంది. రెండోది ఒక మాజీ మంత్రిది. అది లక్షా యాభై వేలవుతుంది" అన్నాడు డాక్టరు రేట్ల లిస్టు చూస్తూ.
"చూడండి డాక్టర్. ప్రొఫెసర్ మెదడుకన్నా మంత్రిగారి మెదడుకు ఎక్కువ రేటు చెపుతున్నారు. అది అంత మంచిదా?" అన్నాడు లోకనాథం.
"కాదుకానీ మంత్రిగారి మెదడు ఎక్కువగా వాడబడలేదు అందుకే కాస్త ఖరీదెక్కువ" అన్నాడు డాక్టరు.

"ఏమండీ పెళ్ళికి ముందు మీరు నన్నెంతగానో ప్రేమించేవాళ్ళు. నన్ను నెత్తిమీద పెట్టుకునేవారు. కానీ ఇప్పుడు ఆ ప్రేమ లేదు. ఆ ఇదీ లేదు. నన్ను చూస్తేనే విసుక్కుంటున్నారు. కారాణమేమంటారు?" అనడిగింది జానకి జానకిరామంతో.
"నాకు పెళ్ళయిన ఆడాళ్ళంటే ఇష్టంలేదు. అదీ సంగతి."

"సుందరం చెప్పుల షాపు పెట్టాడట"
"నేనెప్పట్నించో అనుకుంటున్నానోయ్, వాడు పెడితే చెప్పుల షాపే పెడతాడని."
"ఎలా అనుకున్నావ్?"
"వాళ్ళ నాన్న కొంతకాలంగా నటుడుగా ప్రఖ్యాతుడవుతున్నాడుగా"

"ఇదేంటిసార్. ఆఫీసు లెక్కలో 'బెండకాయిలు రెండు కిలోలు' అని రాశారు" అని అడిగాడు అమాయకంగా ప్యూను చలమయ్య.
"మన ఆఫీసులో అంటించుకునే తుమ్మజిగురు అయిపోయిందిగా! అందుకని వాటిని కొన్నానులే. కవర్లు, నోటీసులు అంటించాల్సినివి చాలా వున్నై మరి" అన్నాడు హెడ్ గుమస్తా.

యాక్సిడెంటయి హాస్పిటల్లో మొహానికి, చేతులకు కట్లుకట్టుకుని బెడ్లో వున్న శంకర్రావును చూడ్డానికెళ్ళిన మూర్తి "అసలేం జరిగింది గురూ?" అని పలకరించాడు.

"లారీ యాక్సిడెంటయింది" నీరసంగా జవాబిచ్చాడు శంకర్రావు.

"అమ్మో లారీ యాక్సిడెంటా? నిజంగా లారీ యాక్సిడెంటయి కూడా నువ్వు బతికి బట్టకట్టావంటే చాలా అదృష్టవంతుడివి గురూ. ఇంతకీ ఎలా జరిగింది యాక్సిడెంటు?"

"ఈ రోజు ఉదయాన్నే ఏడుగంటలకు నేను పరుగెత్తుకుంటూ వెళుతున్నాను. అలా వెళుతూ వెళుతూ రోడ్డు పక్కనే నిలబడివున్న లారీకి గుద్దాను" అన్నాడు శంకర్రావు మరీ నీరసంగా.

"బాంకుకు వెళ్ళి డబ్బు తీసుకోవాలనుకుంటున్నానోయ్"

"మరి వెళ్ళి తీసుకో. ఆలస్యమెందుకు?"

"పట్టుకుంటారని భయంగా వుంది."

"మీరు డెబ్బై సంవత్సరాలు బతుకుతారు"

"నాకిప్పుడు డెబ్బైయవ సంవత్సరం నడుస్తోంది డాక్టర్"

"చూశారా నేనెంత కరెక్టుగా చెప్పానో"

ఈసారి ఆ ఆనందంగాణ్ణి నా బర్త్‌డే పార్టీకి పిలవదల్చుకోలేదు"

"ఏం?"

"పోయినసారి పోనీలెమ్మని మర్యాదకోసం పిలిస్తే నాకిష్టంలేని పనిచేశాడ్లే"

"ఏంటది?"

"పార్టీకి వచ్చాడు. పైగా పూర్తయేదాకా ఉన్నాడు కూడా"

“డాక్టరుగారూ నా భార్య ఆరోగ్యం ఎలా వుంది? బతుకుతుందంటారా?"

"అదృష్టవంతుడివి. బతకదు."

"నిన్న నేవేసిన 'నేనెందుకు బతకాలి' నాటకంలో చివర చావు సన్నివేశంలో నటించేటప్పుడు నన్ను చూసి ప్రేక్షకులు నిజంగానే ఏడ్చారనుకో"

"నువ్వు నిజంగా చావలేదనేమో."

“చూడండి రామనాథంగారూ! మీ నాన్నగారు మామూలుగా సహజంగా చనిపోయారా? లేక ఏదైనా రోగమొచ్చి చనిపోయారా?" అని అడిగాడు భీమా ఏజంటు భీమారవు ఇన్సూరు చేస్తున్న రామనాథంతో.

"అదేదీ కాదండి, ఆయన్ని ఒక డాక్టరుగారు చంపారు" అన్నాడు రామనాథం.

COMMENTS